www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 9, ఆగస్టు 2025 పేజీలు: 04



# ఆత్మీయతకు ప్రతీక..

# రక్షా బంధన్

- నేడు రాఖీ పౌర్ణమి • ఏర్పాట్లు పూర్తిచేసుకున్న తోబుట్టువులు





**పెద్దవంగర, (ఫోకస్ న్యూస్‌ప్రతినిధి/ ఓరుగంటి సైదులు)-ఆగస్టు 08:**

అనుబంధాల పర్వం.. మమతా రాగాల మేళం.. శ్రావణ మాసంలోని పౌర్ణమి రోజున, అన్నాచెల్లెళ్ల మధుర బంధాన్ని స్మరించుకునే ఆత్మీయ పండగ రక్షా బంధన్. రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలిచే ఈ పండగ, మొదట ఉత్తర-పశ్చిమ భారతంలో మాత్రమే జరుపుకునే వారు. కానీ ఇప్పుడు దేశమంతా ఏకమై, ప్రేమానురాగాలతో ఈ పర్వాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ రోజు, సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టి, ఆయురారోగ్యాలు కలగాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తుంది. ప్రతిగా, సోదరుడు జీవితాంతం అండగా ఉంటానని హామీ ఇస్తాడు. రాఖీ పేరు చెప్పినట్టే రక్షణ బంధం.

**చరిత్ర చెబుతున్న అనుబంధాలు**

చరిత్ర పుటల్లోకి తొంగిచూడగా.. మేఘల్ పాలనలో చిత్తోర్ రాణి కర్నావతి, దాడి ముప్పు ఎదుర్కొంటున్న సమయంలో, చక్రవర్తి హుమయూన్‌కు రాఖీ పంపినట్టు కథనాలు చెబుతాయి. కవిగేయకారుడు రవీంద్రనాథ్ ఠాగూర్ కూడా స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఐక్యతను పెంపొందించేందుకు రక్షా బంధనంను ప్రోత్సహించారు. ఇతిహాసాల ప్రకారం, శ్రీకృష్ణుడు-ద్రౌపది బంధం ఈ పర్వానికి శాశ్వత ప్రతీక. శిశుపాలుని శిక్షించే క్రమం లో శ్రీకృష్ణుని వేలికి గాయం అయినప్పుడు, ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి ఆయనకు కట్టింది. ఆ మమతా రేణువుకి ప్రతిగా, జీవితాంతం రక్షణగా ఉంటానని కృష్ణుడు హామీ ఇచ్చి, దుశ్శాసనుడి అవమాన యత్నం నుండి ఆమెను కాపాడాడు.

**అందరి పండగ.. అందరికీ బంధం**

రాఖీ పౌర్ణమి పేద-ధనిక తేడా లేకుండా, కుల-మత పరమైన భేదాభిప్రాయాలు దాటుకుని జరుపుకునే పండగ. చిన్నా-పెద్దా తారతమ్యం లేకుండా, ప్రతి సోదరి తన అన్నకు రాఖీ కట్టి, "నీకు ఎల్లప్పుడూ చల్లని నీడగా ఉండాలి సోదరా" అని ఆ కాంక్షిస్తుంది. అన్నలు కూడా, "నీ కష్టసుఖాల్లో నీ వెంటే ఉంటాను" అని హామీ ఇస్తారు. రాఖీ కేవలం ఒక దారపు కట్టు కాదు.. అది ప్రేమ, రక్షణ, మమతల బంధం. భారతీయ సంస్కృతిలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే పవిత్ర పర్వదినం.



# కలం కత్తి.. గళం శంఖం!

- టిడబ్ల్యూజేఏ ద్వితీయ జిల్లా మహాసభలో పలువురు ప్రముఖులు

**తొర్రూరు, (ఫోకస్ న్యూస్‌ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-ఆగస్టు 08:**



"ఇక భయపడాల్సిన అవసరం లేదు. అవినీతి, అక్రమాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలి. మీ కలం కత్తిలా, మీ గళం శంఖంలా మారాలి. మన పోరాటం ధర్మం కోసం కాబట్టి మనందరం ఏకమై నిలబడాలి" అని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం పత్తిపాకలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ సునీల్ నాయక్ ప్రాంగణంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) ద్వితీయ జిల్లా మహాసభ జరిగింది.

4



# బీఆర్ఎస్ అంటే ప్రతిపక్షాలకు దడ

4 లో

- కెసిఆర్ అది నాయకుని వెంటే మేమంతా ఉంటాం
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపించాలి
- స్వలాభాల కోసం పార్టీని వీడిన వారికి తగిన గుణపాఠం జరుగుతుంది
- భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ దేశ, రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిగా మారనుంది
- కార్యకర్తలకు భరోసా కల్పించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ సభకు భారీగా తరలివచ్చిన నియోజకవర్గ గులాబీ దళం
- కాంగ్రెస్ పాలన తక్కువ వ్యవధిలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువ
- హాజరైన మాజీ మంత్రులు.. నాయకులు ఆర్ఎస్పి



# నగర సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

- సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్

**ఖమ్మం, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు8:** ఖమ్మం నగరం రోజు రోజుకు విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు మీద ఖమ్మం మేయర్, కమిషనర్ దృష్టి సారించాలని %జూవీ% పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవన్ లో పార్టీ టూ టౌన్ కమిటీ సమావేశం మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా రోడ్ లు విస్తరణ పేరుతో పనులు ప్రారంభించి వదిలేయడం వల్ల నగర ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు అని విమర్శించారు. పాత మున్సిపాలిటీ నుంచి రిక్కా బజార్ మీదుగా చర్చి కాంపౌండ్ వరుకు రహదారి విస్తరణ ప్రారంభించి కొన్ని నెలలు అవుతున్నా రోడ్ పని పూర్తి చేయకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ నుంచి ఇల్లందు రోడ్ పనులు గత సంవత్సరం నుంచి తిరిగి రహదారి పనులు పూర్తి చేయకపోవడంతో చిన్న వర్షాలకు రోడ్ పాడు అవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు అని ఆరోపించారు. అల్లిపురం - కొత్తగూడెం రోడ్, రైల్వే స్టేషన్ రోడ్ ఇలా ప్రధానమైన రహదారులు పనులు నత్తనడకన సాగుతున్నాయి అని తెలిపారు. ఖమ్మం బస్సు డిపో రోడ్ వెడల్పు చేసి , రోడ్ మధ్యలో ప్యాచ్ వర్క్ చేయాలని డిమాండ్ చేశారు. విలీన ప్రాంతాల్లో డ్రైనేజీ, వీధిలైట్లు, రహదారి పనులు కోసం తగిన నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, పెన్షన్ లు తదితర సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం కదిలి ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, %జు౦% భద్రం, డి వీరబాబు, మచ్చా సూర్యం, బి.రవీంద్ర, హుస్సేన్, ఎన్ కుమారి , ఏటా రాజేష్, మల్లికార్జున్ రెడ్డి, ఫకీరు సాహిబ్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట జిల్లాలో పెద్దపులి సంచారం

- భయాందోళనలో ప్రజలు

**కొత్తగూడ, ఆగస్టు 8:** మహబూబాబాద్ జిల్లాలో పెద్దపులి సంచరించడం స్థానికంగా కలకలం రేపుతున్నది. కొత్తగూడ మండలంలోని జంగవానిగూడెం సమీప అడవుల్లో ఆవును పెద్దపులి మాటువేసి చంపినట్లు అటవీశాఖ అధికారులు వజహత్ తెలిపారు. పశువుల కాపరి సమాచారం అందించడంతో అటవీ శాఖ అధికారులు శుక్రవారం ఘటనా స్థలానికి చేరుకొని పులి అడుగులుగా గుర్తించారు.

# నా ఫోన్‌నే ఎక్కువగా ట్యాప్ చేశారు

**హైదరాబాద్, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు8:** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర హోం శాఖ సహా య మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన సొంత కూతురు కవిత, అల్లుడు అనిల్ కుమార్‌తో పాటు మేనల్లుడు, అప్పటి మం త్రి టీ.హరీశ్ రావు ఫోన్లను కూడా ట్యాప్ చేయించారని అన్నారు. శుక్రవారం నాడు ఈ కేసుకు సంబంధించి సిట్ ఎదుట సాక్షిగా హాజరైన ఆయన, విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారని బండి సంజయ్ ఆరోపించారు. కేవలం తన ఫోన్లే కాకుండా తన కుటుంబ సభ్యులు, పీఏ, చివరికి డ్రైవర్ ఫోన్లను కూడా ట్యాప్ చేశారని అన్నారు. బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు, సినీ నటుల ఫోన్లు కూడా ట్యాపింగ్ జాబితాలో ఉన్నాయని, ఆ జాబితా చూసి తాను ఆశ్చర్యపోయానని తెలిపారు. పేపర్ లీకేజీ కేసును



విచారిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి ఫోన్‌ను సైతం ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రాజకీయ నాయకులను బెదిరించి వందల కోట్లు స్వాధీనం చేసుకున్నారని బండి సంజయ్ ఆరోపించారు. అలా దొరికిన డబ్బును కేసీఆర్, కేటీఆర్, అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు, మరో పోలీసు అధికారి రాధాకిషన్ రావు పంచుకున్నారని అన్నారు. “రూ. 20 కోట్లు పట్టుకుంటే, రికార్డుల్లో కేవలం రూ. 2 కోట్లు మాత్రమే చూపించేవారు” అని ఆయన వివరించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి నుంచి రూ. 7 కోట్లు పట్టుకున్నారని, ఆ డబ్బు ఏమైందో ఇప్పటికీ తెలియదని అన్నారు.ఈ కేసు దర్యాప్తు విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేసీఆర్‌కు మధ్య రహస్య ఒప్పందం ఉందని, అందుకే ఆయనకు క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు. వేల కోట్ల దోపిడీపై ఆధారాలున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. సిట్‌కు ఈ కేసును దర్యాప్తు చేసే అధికారాలు లేవని, నిజాలు బయటకు రావాలంటే కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణంపై విచారణ జరపాలని కోరుతూ ఈడీకి లేఖ రాయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేసుకు సంబంధించిన కొన్ని ఆధారాలు, సమాచారాన్ని సీల్డ్ కవర్‌లో సిట్‌కు అందజేసినట్లు ఆయన తెలిపారు.

# రూ.30వేల కోట్లు తినేశారు

- బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి
- ప్రాజెక్టుల లోపాలు, అవినీతి, లిక్కర్ దందాలు, భూ కబ్జాలు అంటూ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగిన వైనం



**హైదరాబాద్, (ఫోకస్ న్యూస్)-ఆగస్టు8:** కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి మరోసారి బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల లోపాలు, అవినీతి, లిక్కర్ దందాలు, భూ కబ్జాలు అంటూ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగారు. మీడియాతో మాట్లాడుతూ.. “కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించామని చెబుతారు. అందులో కనీసం 30 శాతం అంటే 30 వేల కోట్లు తినేశారు. హరీష్ రావు అందుకే ప్రాజెక్టు దగ్గరే పడుకున్నాడు. దమ్ముంటే ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పాలి,” అని జగ్గారెడ్డి అన్నారు. మీరు దొంగలు.. మాపై నిందలు వేస్తారా? మీ పార్టీలా మేము ప్రైవేటు కంపెనీ అనుకున్నామా? ఔటర్ రింగ్ రోడ్ లీజుకు ఇచ్చి దాంట్లో డబ్బులు కొట్టారు. అప్పుల్లో కూడా కమిషన్లు వసూలు చేశారు. ఇలాంటి దందా ఎవడు చేయడు.. కానీ మీరు చేశారు అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. “కేసీఆర్ కూతురు ఢిల్లీ లో పెద్ద దుకాణం తెరిచింది. కేజ్రీవాల్ కథ ముగిసిపోయింది. కేసీఆర్ కుటుంబం మొత్తం డాన్‌ల కంపెనీ అయింది. మిగిలింది ఏమీ లేదు.. చెరువులు కూడా మింగేశారు అని వ్యాఖ్యానించారు. లిక్కర్ దందా పెద్దమ్మ గుడి కమాన్ నుంచి మాదాపూర్ దాకా రాత్రి రెండు గంటల వరకు సాగుతోంది. నేను పోలీసులను అడిగితే అది కేటీఆర్ బామ్మర్ది దందా అంటున్నారు. రోడ్డుకి లెఫ్ట్ కేటీఆర్ బావమరిది, రైట్ సంతోష్ సుట్టాలు.. ఇది ఏమి దందా? మొగోడివైతే స్పందించు ప్రభాకర్ రెడ్డి అంటూ కౌంటర్ వేశారు. రేవంత్ రెడ్డిని ఎంతగా వేధించారు. జగ్గారెడ్డి, రేవంత్ ఇద్దరమూ కేసీఆర్ కుట్రల బాధితులమే. రేవంత్ బెడ్‌రూం వరకు పోలీసులు చొరబడ్డారు. ఇది ఏ స్థాయి దౌర్జన్యం చెప్పండి. కానీ రేవంత్ మాత్రం మిమ్మల్ని కొడుతున్నాడా? తిడుతున్నాడా? అంటూ ప్రశ్నించారు. బీజేపీ వాళ్ల మాటలు పట్టించుకోవద్దు. గాంధీ కుటుంబం మాత్రమే దేశ మత సామరస్యాన్ని కాపాడుతుంది. కరెన్సీ మీద గాంధీ బొమ్మ లేకుండా చేయాలి అనేది బీజేపీ లైన్. వాళ్లది బ్లాక్ మెయిల్ దందా,” అంటూ కేంద్రంపై మండిపడ్డారు.

# నల్లమల్ల ప్రాంతంలో బీజేపీ జెండా ఎగురవేస్తా

**హైదరాబాద్ ఆగస్టు8(తొలి క్రాంతి):** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీ మారుతున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఆయన వచ్చే ఆదివారం 10వ తేదీ ఉదయం 10 గంటలకు బీజేపీ పార్టీని చేరనున్నట్టు వెల్లడించారు. ఇప్పటికే బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని సందర్శించిన బాలరాజు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నేను ఎంతో కష్టపడి బీఆర్ఎస్ పార్టీ జెండాను చెట్టు కు పుట్టకు, ఇంటికి తీసుకెళ్లాను. అదే తీరులో ఇప్పుడు బీజేపీ జెండాను కూడా ఇంటింటికి తీసుకెళ్తాను అన్నారు కాంగ్రెస్ బీజేపీ నేతలతో చర్చలు జరిపిన అనంతరం అన్ని కోణాలనూ పరిశీలించిన తర్వాతే బీజేపీలో చేరాలన్న నిర్ణయానికి వచ్చానన్నారు. బీజేపీ మంచి విధానాలతో ముందుకు సాగుతుండటమే తనను ఆకర్షించిన ముఖ్య కారణమని



వెల్లడించారు. ఎవరెన్ని మీటింగ్‌లు పెట్టుకున్నా నాకు పోయేది ఏమీ లేదు. నేను ఒక్కో ఇటుకలా నేనేదైతే నిర్మించానో అదే స్థైర్యంతో ఇప్పుడు బీజేపీని బలోపేతం చేస్తాను. నల్లమల్ల ప్రాంతంలో కమలం జెండాను ఎగురవేస్తాను అని గువ్వల బాలరాజు స్పష్టం చేశారు.

# హనుమకొండ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీగా వెలిశెట్టి ప్రశాంత్ కుమార్

- నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో డి.వాసంతి

**హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 8:** హనుమకొండ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీగా వెలిశెట్టి ప్రశాంత్‌కుమార్‌ను డీఈవో డి. వాసంతి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రశాంత్‌కుమార్ ప్రస్తుతం కాజీపేట తరాలపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషనల్ ఎస్ఏ(ఫిజికల్ ఎడ్యుకేషన్)గా పనిచేస్తున్నారు. ఈ పదవీలో రెండు సంవత్సరాలు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ ఎంపిక చేసినందుకు డీఈవోకు, సహకరించిన హనుమ కొండ జిల్లా వివిధ ఉపాధ్యాయ సంఘాలు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు సంవత్సరాలు ఎస్జీఎఫ్ఐ హనుమకొండ గేమ్స్‌ను తనకున్న అనుభవంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీజీ టీఈటీఏ హనుమకొండ జిల్లా అధ్య క్షుడు శీలం పార్థసారథి, జనరల్ సెక్రెటరీ కె.మల్లారెడ్డి, పీడీలు సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎం. కరుణాకర్, ఆర్.సుభాష్, ఎం.సురేష్, వి.నాగరాజు, బి.రాజు పాల్గొని ప్రశాంత్‌కుమార్‌ను అభినందించారు.



# బీహార్‌లో ఓట్ల ఏరివేత

## - ప్రజాస్వామ్యానికి ప్రమాద ఘంటిక
## సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకుబ్



తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 08

బీహార్ రాష్ట్రంలో జరుగుతున్న ఓట్ల ఏరివేత చర్యలు పూర్తిగా అప్రజాస్వామికమైనవి అని సిపిఎం పార్టీ తోర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకుబ్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం తోర్రూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో, పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో గెలుపుకోసం ఎన్నికల కమిషన్‌తో కుమ్మక్కై బీహార్ రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య. ముఖ్యంగా ముస్లింలు, బెంగాలీలు, ప్రతిపక్ష అనుకూల ఓటర్లను లక్ష్యంగా చేసుకొని 64 లక్షల ఓట్లను తారుమారు చేయడం ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేయడమే" అని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ పరిణామాలు ప్రజల్లో ఆందోళన రేపుతున్నాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం ఇలాంటి చర్యలకు చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు. "లేకపోతే ప్రజాస్వామిక వాదులు, విపక్ష శక్తులు తీవ్ర స్థాయిలో పోరాటానికి దిగుతాయి" అని యాకుబ్ హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, జమ్మల శ్రీను, సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, దొమ్మటి సోమయ్య, గజ్జి రామ్మూర్తి, తిమ్మిడి రవి, ఏకాంతం, పల్లె వెంకటేశ్వర్లు, యాకన్న, నాగన్న, మహేష్ పాల్గొన్నారు.



# వడ్డె కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి జాతీయ ఆరోగ్య వ్యవస్థ వనరుల కేంద్ర బృందం సందర్శన

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 08

మండలంలోని వడ్డె కొత్తపల్లి గ్రామ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు జాతీయ ఆరోగ్య వ్యవస్థ వనరుల కేంద్రం బృందం శుక్రవారం వడ్డె కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించింది.

కేరళ రాష్ట్రానికి చెందిన రమణి గారు మరియు తమిళనాడు రాష్ట్రానికి చెందిన గంగాధరన్ గారు నాయకత్వంలో బృంద సభ్యులు ఉప కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. రిజిస్టర్లను పరిశీలించడంతో పాటు గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్శనలో భాగంగా జిల్లా కార్యక్రమ అధికారి నీలోహన గారు, వైద్య అధికారి డాక్టర్ జ్వలిత, జిల్లా నాణ్యత నిర్వహణ అధికారి సురేష్ గారు, సముదాయ ఆరోగ్య అధికారి డాక్టర్ రాజకుమార్, ఆరోగ్య సిబ్బంది జోష్ణ బూబా, ఆరోగ్య పరిశీలకురాలు హేమ, ఆశా కార్యకర్తలు రజిత, పుష్ప, హేమలత పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి పరమేష్ సహా స్థానిక సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బృంద సభ్యులు ఉప కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు విస్తరించాలని సూచించారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : మైస నాగయ్య



తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 08

ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రాధాన్యంతో పరిష్కరించాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా మైస నాగయ్య మాట్లాడుతూ %"విశ్రాంత ఉద్యోగులు తమ సేవా కాలంలో ప్రభుత్వానికి చేసిన కృషిని గుర్తించి, వారిని గౌరవించే విధంగా సదుపాయాలు కల్పించాలి. ఆరోగ్యకార్డుపై అన్ని కార్పొరేట్ మరియు గుర్తింపు పొందిన వైద్యశాలలో పూర్తిగా ఉచిత వైద్య సేవలు అందించాలి. ఆర్టీసీ బస్సుల్లో సీనియర్ సిటిజన్లకు కనీసం 50 శాతం రాయితీ ఇవ్వాలి. ప్రతి నెల 1వ తేదీనే పింఛన్లను బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి" అని కోరారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న డీఏలు వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి అమలు చేయాలని, కాంట్రిబ్యూషన్ ఈహెచ్ఎస్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2025%-%28 నూతన కమిటీ ఎన్నిక 2025%-%28 సంవత్సరాలకు గాను విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు.

మండల అధ్యక్షుడు: ఇట్టే సోమిరెడ్డి. ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్. కోశాధికారి డి. వీరభద్రయ్య. అసోసియేటెడ్ అధ్యక్షుడు మన్నూరు కోటయ్య

ఉపాధ్యక్షులు పి. వినోధారెడ్డి

మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు: పద్మ

సంయుక్త కార్యదర్శి బీ. బాలాజీ

కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నోజు విజయ్ కుమార్

ప్రచార కార్యదర్శి వెంకటనారాయణ

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వలబోజు సోమయ్య, ఎన్నికల అధికారులు అక్కెర మోహన్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృక్షాబంధన్

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 08



ముందస్తు రాఖీ పండుగను పురస్కరించుకొని, తొర్రూరు డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ ప్రాంగణంలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో "వృక్షాబంధన్" కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలసి చెట్లకు రాఖీ కట్టి వాటిని జీవితాంతం సంరక్షించుకునే బాధ్యతను స్వీకరించారు.

ఈ సందర్భంలో రవీంద్ర మాట్లాడుతూ "మన సోదరసోదరీల బంధం ఎంత పవిత్రమో, చెట్లతో మన బంధం కూడా అంతే పవిత్రమై ఉండాలి. చెట్లు మనకు ఆక్సిజన్, నీడ, జీవవైవిధ్యం అందిస్తాయి. వాటి సంరక్షణ మనందరి కర్తవ్యం. ఈ వృక్షాబంధన్ ద్వారా ప్రతి ఒక్కరూ కనీసం ఒక చెట్టును దత్తత తీసుకొని దాన్ని కాపాడే సంకల్పం చేయాలి" అని అన్నారు.

విద్యార్థులు, తల్లిదండ్రులు చెట్లకు రాఖీ కట్టి, పచ్చదన పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. "ప్రకృతిని కాపాడటం అంటే భవిష్యత్తు తరాలను కాపాడటం" అన్న అవగాహనతో ఈ వేడుకలో పాల్గొన్నవారు పర్యావరణ హితం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొద్దులగూడెంలో.. ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

## -నిర్మాణానికి శ్రీకారం

ములుగు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 08



గోవిందరావుపేట మండల కేంద్రం మొద్దులగూడెం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాలు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. లబ్ధిదారులు వాసం ప్రశాంత్, మాడె శోభారాణి, సురబాక సరోజన, గట్టి సౌందర్య, దండుగుల లింగమ్మ, కోయడ సుజాత గార్ల ఇళ్ల నిర్మాణానికి గ్రామంలో ప్రత్యేకంగా భూమి పూజ జరిపి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు నాయకులు శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బర్ల సమ్మిరెడ్డి, ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొంది కిరణ్, యూత్ నాయకులు వాసం శ్రవణ్, రసుపుత్ గిరి, నద్దునూరి రతన్, బాబర్, నాయకులు మెట్టు కొమరయ్య, మాడె నాగేశ్వరరావు, వాసం పాపయ్య, సారయ్య, గట్టి నరేష్, తండా రవి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అంటేే ప్రతిపక్షాలకు దడ




- కెసిఆర్ అది నాయకుని వెంటే మేమంతా ఉంటాం...
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపించాలి...
- స్వలాభాల కోసం పార్టీని వీడిన వారికి తగిన గుణపాఠం జరుగుతుంది...
- భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ దేశ, రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిగా గా మారనుంది....
- కార్యకర్తలకు భరోసా కల్పించిన మాజీ మంత్రులు... ఎమ్మెల్యేలు...
- బీఆర్ఎస్ సభకు భారీగా తరలివచ్చిన నియోజకవర్గ గులాబీ దళం....
- కాంగ్రెస్ పాలన తక్కువ వ్యవధిలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువ...
- హాజరైన మాజీ మంత్రులు.... నాయకులు ఆర్ ఎస్ పి....

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 8:**
టిఆర్ఎస్ పాలన అంటేనే ప్రతిపక్షాలకు దడ పుట్టే విధంగా ఉంటుందని మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమారులు అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని బికే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అచ్చంపేట నియోజకవర్గం పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశానికి వందలాదిమంది గులాబీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ..... ఎంతోమంది నాయకులు వస్తుంటారు పోతుంటారు నిజంగా పార్టీకి అండదండలుగా ఉండేది కార్యకర్తలు ఒక్కరే అని ఈ సందర్భంగా తెలిపారు.

పార్టీ కార్యకర్తలు లేకుంటే మేమంతా మీ ముందు



నిలబడే వారం కామన్నారు. కార్యకర్తలను విస్మరించి నాయకులపై ద్వేషం పెంచుకున్న ఏకైక నాయకుడు ఎవరంటే అది గువ్వల బాలరాజు అయిన అని విమర్శించారు. తమ స్వార్థపూరిత అవసరాల కోసం వాటిని వీడి పార్టీకి వెన్నుపోటు పొడిచి వెళ్లిన గువ్వల బాలరాజుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి తీరాలన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రైతులు వలసలు వెళ్లకుండా కట్టడి చేసిన ఏకైక ప్రభుత్వం ఏదంటే అది మన బీఆర్ఎస్ పార్టీ అన్నారు. రైతులు ఎంతో సుఖ సంతోషాలతో ఉండేవారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినప్పటికీ దాదాపు రైతులు 600 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ పాలన తీరు అని విమర్శించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో 8 జడ్పిటిసిలు ఎంపీపీ స్థానాలతో పాటు అన్ని పదవులను నూటికి నూరు శాతం గెలిచి రాష్ట్రంలో మళ్లీ తోఆర్ఎస్ పాలన కొనసాగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలంతా బీఆర్ఎస్ పాలనవైపు ఎదురుచూస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ చాప కింద నీరులా బలోపేతం అవుతుందన్నారు.

ప్రతిపక్షాలకు చెంపపెట్టుల గులాబీ జెండాను అచ్చంపేట నియోజకవర్గంలో మళ్లీ ఎగురవేయాలని ఈ సందర్భంగా కోరారు. భవిష్యత్తులో టిఆర్ఎస్ పార్టీ దేశ, రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిగా మారింది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు అభిలాష్ రావు, అచ్చంపేట సీనియర్ నాయకులు పోకల మనోహర్, నరసింహ గౌడ్, తులసి రామ్ నాయక్, శ్రీకాంత్ భీమా, ఎడ్మసత్యం, మాకం తిరుపతయ్య, పెర్ముల చెన్నకేశవులు, కేటి తిరుపతయ్య, అమిరుద్దీన్, నిమ్మల శ్రీనివాసులతో పార్టీ ముఖ్య నేతలు, కర్తలు వందలాదిగా పాల్గొన్నారు.

# కలం కత్తి... గళం శంఖం..!

## -టిడబ్ల్యూజేప ద్వితీయ జిల్లా మహాసభ

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 08**
"ఇక భయపడాల్సిన అవసరం లేదు. అవినీతి, అక్రమాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలి. మీ కలం కత్తిలా, మీ గళం శంఖంలా మారాలి. మన పోరాటం ధర్మం కోసం కాబట్టి మనందరం ఏకమై నిలబడాలి" అని ప్రముఖులు మహాసభలో పిలుపునిచ్చారు. ఈ మహాసభ గిరిజన జర్నలిస్టులకు భద్రతా కవచంలా ఉంటుందని వారు పేర్కొన్నారు.

మహబూబాబాద్ జిల్లా కేంద్రం పత్తిపాకలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ సునీల్ నాయక్ ప్రాంగణంలో శుక్రవారం ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) ద్వితీయ జిల్లా మహాసభ జరిగింది. టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, డిఎంహెచ్ఓ భూక్యా రవి రాథోడ్, రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న, రెడ్ క్రాస్ సొసైటీ, ఐఎంఏ, ఐజెయూ, టీఎస్జెయూ నాయకులు, బీజేపీ నేతలు సహా రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రముఖులు, గిరిజన జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ టిడబ్ల్యూజేఏ సభ్యులకు టీ-షర్ట్లు




అందజేశారు. మహాసభ విజయవంతం కావడానికి సహకరించిన 18 మండలాల జర్నలిస్టులకు జిల్లా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.